## రైల్వేకోడూరు పట్టణంలో పోలీసులకు కవాతు



రైల్వేకోడూరు, మార్చి 28, ప్రభాతవార్త:
.రైల్వేకోడూరు పట్టణంలో సీఐ టి.బాబు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాబోవు ఎన్నికల సందర్భంగా పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కవాతు నిర్వహించినట్లు పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మండలంలో అనుమాన్స పద వాహనాలను వ్యక్తులను గుర్తించి వాటి పై ప్రత్యేక విచారణను చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పూర్తిస్థాయిలో కట్టుదిట్టంగా కవాతును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కర్యాక్రమంలో పోస్ట్ సిబ్బందితోపాటు ఎస్సై డాక్టర్ నాయక్ పాల్గొన్నారు.

## వివిహ వేడుకల్లో పాల్గొన్న వైయస్ విజయమ్మ.



రైల్వేకోడూరు, అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త:
రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ అధినేత ఆది రాజు వేణుగోపాల్ రాజు సోదరుడు రఘు రామరాజు కుమార్తె వివహానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వివిహానికి అతిరథ మహారధులు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, పెన్నా ప్రతాపరెడ్డి, వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు. వేణుగోపాల్ రాజు, రఘునాధరాజు కుటుంబ సభ్యులు, వైయస్ రాజారెడ్డి హయం నుండి తమ కుటుంబానికి చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, వైయస్ విజయ్మ తెలిపారు. వారి ఆహ్వానం మేరకు వివహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు, బంధువులు, స్నేహితులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండామర్రిపల్లెలో వైకాపా ఎన్నికల ప్రచారం

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :



రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె గ్రామ పంచాయితీ ఇసుకనూతనపల్లె నందు గురువారం వైకాపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్అహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్కుమార్రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, మార్కెట్యార్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఇస్మాయిల్తో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్రెడ్డిని ఎన్నుకుంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడమే కాకుండా సంక్షేమ పథకాలు కొకోళ్లలుగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వీరి ఎన్నికల ప్రచారానికి గ్రామ ప్రజలు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరత్రెడ్డి, కన్వీనర్ కరుణాకర్రెడ్డి, ఎంపిటిసి మేగిరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వ అధికారం కోసం పూజలు
## జనసేన నాయకులు రామాంజనేయులు

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు గురువారం పూజలు చేశారు. పట్టణ సమీపంలోని వైజంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహానికి పెద్దఎత్తున పూలహారాలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళుగా ప్రజలను ఇబ్బందులు పెట్టిన అరాచక ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. తమ పార్టీ అధినేత పవన్కళ్యాన్ సిద్దాంతాలను పాటించి నియోజకవర్గంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్బాషా గెలుపుకు కృషి చేస్తామన్నారు. రెండు రోజుల క్రితం మదనపల్లెలో జరిగిన చంద్రబాబునాయుడు ప్రజాగళం బహిరంగసభ విజయవంతం కావడం పట్ల జనసేన పార్టీ వారికి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్స్లో జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం




కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త :
మదనపల్లె మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంకు చెందిన విద్యార్థులు (సైబర్సెక్యూరిటి) జాతీయస్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు.

## న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా తొట్టి వెంకటరమణ
## సపమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



మదనపల్లెక్రైం, మార్చి 28 ప్రభాతవార్త :
న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మదనపల్లె న్యాయవాదులు సంఘం అధ్యక్షులు తొట్టి వెంకటరమణరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాధుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా తొట్టి వెంకటరమణరెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్గా కాలం రఘుపతి, జనరల్ సెక్రటరీగా భయ్యారెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్బాబు, లైబ్రరీ సెక్రటరీ ప్రసాద్, స్పోటర్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ వేణుగోపాల్, మహిళా రెప్రజెంటేటీవ్ సుజాత ఎన్నికయ్యారు. ఈసి మెంబర్లుగా మేడా లక్ష్మీకాంత్, శైలజ, కరీముల్లా, సయ్యద్కరీముల్లా, పరన్వేజ్అహమ్మద్, సోమశేఖర్, శివశంకర్, మంజనాథ్, యశ్వంత్ క్రిష్ణ ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. న్యాయవాదుల పక్కాగృహాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

## చంద్రశేఖర్ ఆలయంలో ఘనంగా శయనోత్సవం

రామసముద్రం, మార్చి 28 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో దిగువపేటలో వెలసిన శ్రీచంద్రశేఖర్స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శయనోత్సవం ఆలయ అర్చకులు బాలాస్వామి, సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని అధికసంఖ్యలో భక్తుల దర్శనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటి పన్ను కట్టవచ్చు



రాయచోటి, మార్చి 28, ప్రభాత వార్త :
రేపు గుడ్ఫ్రైడే సెలవుదినం అయినప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగింపు, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం నందు ఇంటి పన్నుల వసూలు కేంద్రం అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమీషనర్ వాసుబాబు తెలిపారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డు సచివాలయంలో కూడా ఇంటి, నీటి ఖాళీ జాగా పన్నులు చెల్లించి రషీదు పొందవచ్చు అన్నార. దీర్ఘకాలంగా ఒకేసారి చెల్లించి వడ్డీ మినహాయింపు పొందవచ్చునన్నారు. ఈ అవకాశం కేవలం మూడు రోజులు 31 వరకు మాత్రమే ఉంటుందన్నారు. కావున పుర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## థియేటర్లలో ఎన్నికల ప్రచార ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి
### - జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మార్చి 28, ప్రభాత వార్త :
థియేటర్లలో ఎన్నికల ప్రచార ప్రకటనలకు రాజకీయ పార్టీల నేతలు, థియేటర్ మేనేజ్మెంట్ వారు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ప్రకటనలో తెలిపారు. భారతదేశ ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికలు 2024-పై ఈనెల 16న ఇచ్చిన ఎన్నికల ప్రకటన అనుసరించి 16వ తేదీ మధ్యాహ్నం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. ఎంసిసి అమలులో ఉన్నంత వరకు రాజకీయ పార్టీల నేతలు, థియేటర్ మేనేజ్మెంట్ వారు ఎంసిసికి లోబడి ప్రవర్తించాలన్నారు. ఇందులో భాగంగా రాజకీయ పార్టీలు, నేతలు, థియేటర్ మేనేజ్మెంట్ వారు థియేటర్లలో ప్రదర్శించబోయే ఎన్నికల ప్రచార ప్రకటనలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, తహశీల్దార్లు, వారి పరిధిలోని థియేటర్లను ఆకస్మిక తనిఖీలు చేసి నియమాలను ఏ థియేటర్ వారైనా ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## కౌన్సిలర్ ఆసీఫ్ అలిఖాన్ గుండెపోటుతో మృతి
### - ఆత్మీయుడిని కోల్పోయానంటూ కంటతడి పెట్టిన ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి

రాయచోటి, మార్చి 28, ప్రభాత వార్త :



రాయచోటి మున్సిపల్ పరిధిలో సీనియర్ పార్టీ నాయకుడు, వార్డు కౌన్సిలర్ ఆసీఫ్ అలిఖాన్ (మండల డిప్యూటి చైర్ పర్సన్ జకియా ఖానం మరిది, దివంగత మైనార్టీ నేత అఫ్జల్ అలిఖాన్ సోదరుడు) మృతితో ఆత్మీయుడిని కోల్పోయానని ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి కన్నీటి పర్వతమైయ్యారు. గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే హుటా హుటిన ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆసీఫ్ అలి ఖాన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆసీఫ్తో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు తెచ్చుకుని మంచి ఆత్మీయుడిని కోల్పోయానంటూ ఆయన కంటతడి పెట్టారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు. ఆసీఫ్ అలిఖాన్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీలు, ప్రజలు, పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు.

## మూగి రెడ్డప్ప ఇచ్చిన విందులో పాల్గొన్న మండిపల్లి



చిన్నమండెం, మార్చి 28(ప్రభాతవార్త):
మండలంలోనికేశాపురం గ్రామం దేవళంపేటలో పాలేటమ్మ జాతర సందర్భంగా పలు గ్రామాలలో జరిగిన విందు భోజనాలు, చాందినీబండ్ల ప్రారంభోత్సవాలలో బుధవారం రాత్రి రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి రాహుల్రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం బోనమల, చిన్నర్సు పల్లె గ్రామాలలో చాందినీబండ్లను పూజలు నిర్వహించి ప్రారంభించారు. వీరికి ఆయా గ్రామాల్లోడప్పువాయిద్యాలు, బాణసంచాలతోఘనస్వాగతంపలికారు. పూలమాలలు వేసి దుస్సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదుకూరు బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక,



మైదుకూరు మార్చి 28, ప్రభాతవార్త : మైదుకూరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్లో గురువారం కొత్త కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జి.బాల వెంకటయ్య, జనరల్ సెక్రటరీగాకొట్టె జయరాం, జాయింట్ సెక్రటరీగా సోమేసుల యస్వంత్ రాయల్, మహిళా జాయింట్ సెక్రటరీగా సోమేసుల సుచిత్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ కొత్త కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొవడంజరిగింది. ఈ సందర్బంగా న్యాయవాదులు నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు,

## మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యత తగ్గిస్తే చర్యలు తప్పవు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 28, ప్రభాతవార్త:



ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంటల్లో నాణ్యత తగ్గితే కండిచాలని తప్పవని ఎంఈఓ 1 చక్రే నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మద్దిరేవుల పంచాయతీలోని అప్పల రాజు గారి పల్లె హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఆయన తనికి నిర్వహించారు. ఈ సందర్బంగా పిల్లలు ఉదయం పూటనే రాగి జావా అందించి మధ్యాహ్నం సమయంలో ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీకి సూచించారు. ఒంటిపూట బదులు ఉదయం పూటనే విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఎండలు తగ్గించుకొని ఇంటికి వెళ్లాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఇంటి వద్ద హోమ్ వర్క్ చేసుకొని తిరిగి పాఠశాలకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కెవికె అధిపతి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధానం.

మైదుకూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త:



కె.వి.కె అధిపతి శాస్త్రవేత్తలు ఆదిరెడ్డిపల్లె గ్రామంలో ఆకృతి వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం తయారీ మరియు దాని వలన కలిగే ప్రయోజనాలను సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ, సవివరంగా చెప్పారు. అంతేకాకుండా ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది వారు కూడా ఘనజీవామృతం తయారీలో ఉపయోగించే పలు రకాలైన ఆవు మూత్రం, పేడ, బెల్లం, పప్పు దినుసుల పిండి గురించి చెప్పడంతోపాటు తయారీ విధానాన్ని కూడా చేసి చూపించారు. ఆదినారాయణ మండల ప్రకృతి వ్యవసాయ ఇన్చార్జి మరియు శ్రీనాథ్ రెడ్డి మార్కెటింగ్ మరియు సర్టిఫికెషన్ ఆఫీసర్, ప్రకృతి వ్యవసాయ విధానాలు దాని అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది ప్రకృతి వ్యవసాయ రైతులతో పాటు అనంతరాజుపేట ఉద్యాన కళీశాల విద్యార్థులు శిక్షణ తీసుకున్నారు

## వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు



కడప వైద్యవిభాగం, మార్చి 28, ప్రభాతవార్త: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లిలో కండువా కప్పి పార్టీలోకి తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. కడప నగరానికి చెందిన 1, 31, 44, 20 డివిజన్ల కార్పొరేటర్లు టీడీపీలో చేరారు.


## వడదెబ్బతో ఎద్దుల రాజా మృతి



తంబళ్లపల్లె, మార్చి 28, ప్రభాతవార్త: మండలం ఆర్ఎన్ తాండా పంచాయతీ ఎద్దులవారికోట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఎద్దుల రాజా బుధవారం తన కౌలు తీసుకున్న పొలంలో వేరుశనగ పంట సేద్యం పనులు చేస్తూ గుండె నొప్పితో అస్వస్తతకు గురయ్యాడు. అతని భార్య, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందని మెరుగైన చికిత్సకు తిరుపతికి తరలించాలని సూచించారు. తిరుపతిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి వెలిబుచ్చారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచులు సిద్దమల్రెడ్డి, కొండారెడ్డి, మధుసూదన్, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సైబర్ క్రైంపై అవగాహన కలిగి ఉండాలి
### - ఆర్బీఐ రీజనల్ అధికారి

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 28, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భారతీయ రిజర్వు బ్యాంక్ ఏపీ రీజనల్ అధికారి రాహుల్ సాహి పిలుపునిచ్చారు. హెల్త్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భారతీయ రిజర్వు బ్యాంక్ సౌజన్యంతో గురువారం అమృత నగర్లో డిపాజిటర్లుకు అవగాహన సదస్సు నిర్వహించి ఆయన ఖాతాదారులను సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ సీఈఓ రాజశేఖర్, హెడ్స్ అధ్యక్షుడు క్రిష్ణయ్య యాదవ్, కేఎస్ రూరల్ మీడియా అధ్యక్షులు శేషగిరితో పాటు అధిక సంఖ్యలో అమృతనగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## పట్టణంలో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



కమలాపురం, మార్చి 28, ప్రభాతవార్త:
కమలాపురం పట్టణంలో గురువారం బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకుగ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసి ంహారెడ్డి, యువనాయకుడుపుత్తా చైతన్యరెడ్డి లు ప్రచారంలో పాల్గొని ప్రజలకు చంద్రబాబు నాయుడుప్రకటించినసూపర్సిక్స్ పథకాలగురించి వివరించారు. అనంతరం మైనార్టీ నాయకులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు
### - అభి ట్రస్ట్ ఛైర్మన్ను అభినందించిన ఎస్ఐ హృషికేశవరెడ్డి

కమలాపురం, మార్చి 28, ప్రభాతవార్త: వేసవి కాలంలో దారిన పోయే వారి కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కమలాపురం ఎస్సై హృషికేశవరెడ్డి అన్నారు. కమలాపురంలోని రెవెన్యూ, ఎంపీడీవో, సబ్జైలు, పోలీసు స్టేషన్, సచివాలయం, రిజిస్ట్రార్ కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారిలో పాదాచారుల కోసం అభి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ విజయబాబు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ఎస్సై ప్రారంభించారు. అక్కడక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలతల హుండీ లెక్కింపు



పెండ్లిమర్రి, మార్చి 28, ప్రభాతవార్త: పొలతల శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం హుండీలను కడప గ్రూప్ ఆలయాల దేవస్థానం హుండీలను సమక్షంలో హుండీ లెక్కించారు. రూ.30.75లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో నాగమల్లారెడ్డి, పోలీసు స్టాఫ్, ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్, స్టాఫ్, శ్రీవారి సేవకులు బాల శివ నాగిరెడ్డి, మాజీ ఛైర్మన్ అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమాలతో పుట్టిన పార్టీ వైసీపీ
## - జిల్లా అధ్యక్షులు, కడప మేయర్

కడప కార్పొరేషన్, మార్చి 28, ప్రభాతవార్త:



ఎన్నో ఉద్యమాలతో వైసీపీ స్థాపించడం జరిగిందని వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు, మేయర్ సురేష్బాబు అన్నారు. వైఎస్ఆర్టీయూసీ కడప నగర అధ్యక్షుడు ఎ-1 అంబులెన్స్ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం వైకాపా కార్యాలయంలో వైఎస్ఆర్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జెండా వందనం చేశారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా స్థాపించి 14 సంవత్సరాలవుతోందని కార్మికులకు న్యాయం జరాగాలనే ఉద్దేశంతో 13 సంవత్సరాల క్రితం వైఎస్ఆర్టీయూసీ స్థాపించడం జరిగిందన్నారు. కార్మికుల పక్షాన నిలబడి వైఎస్ఆర్టీయూసీ పోరాడిందన్నారు. అంగన్వాడీ టీచర్లకు, చేనేత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు, ఆటో కార్మికులకు రుణాలు అందించిందన్నారు. వైఎస్ఆర్టీయూసీ కడప నగర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఆటో కార్మికులకు జగన్ ప్రభుత్వం రూ.10వేలు అందించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికులకు అండగా నిలబడేది వైఎస్ఆర్టీయూసీ అన్నారు. కార్మికుల సమస్యల కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, సంపత్కుమార్, డా.శివా నాయక్, పస్తం అంజి, స్వర్ణ, లక్ష్మీనారాయణ, సునీతారెడ్డి, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ కమిటీ నియామకం



కడప కార్పొరేషన్, మార్చి 28, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్యవైశ్య సభ అనుబంధ సంస్థ అయిన కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా పొలిటికల్ కమిటీని ఎంపిక చేయడం జరిగింది. కడప జిల్లా అర్బన్ఆర్యవైశ్యసంఘంఛైర్మన్గామునగా సతీస్ కుమార్, వైస్ ఛైర్మన్లుగా జీఎస్ లక్ష్మణరావు, తలు పుల=నాగేంద్రఎన్నుకున్నామ కడప జిల్లా అధ్యక్షులు మునగా శ్రీనివాస్కుమార్ పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ కడపలోని ఆదిత్య కల్యాణ మండపంలో వీరు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు.

## దళితులకు సీఎం, ఎంపీలు క్షమాపణలు చెప్పాలి



వేంపల్లె, మార్చి 28, ప్రభాతవార్త ః
వేంపల్లెలో బుధవారం జరిగిన మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డిలు వ్యవహరించిన తీరు సరిగా లేదని, దళితులకు సీఎం, ఎంపీలు క్షమాపణలు చెప్పాలని వేంపల్లె టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, టీడీపీ నేత ఎస్వీ జయరామిరెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో బీజేపీ, జనసేన నాయకులతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడారు. బస్సుయాత్రలో వేంపల్లెకు చెందిన పలువురు రెడ్లు బస్సుపైకి ఎక్కారన్నారు. అయితే దళితురాలైన ఎంపీపీ లక్ష్మిగాయత్రిని బస్సుపైకి పిలవకపోవడం దారుణం అన్నారు. సీఎం సమక్షంలో దళిత ఎంపీపీకి అవమానం జరిగిందని వారు అన్నారు. గతంలో వేలాది మంది వైఎస్ఆర్సీపీలో చేరినట్లు ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి చెప్పారని, అయితే వేంపల్లెలో సీఎం బస్సుయాత్రకు కనీసం 700మంది జనాలు కూడా లేరని వారు అన్నారు. వేల సంఖ్యలో పార్టీలో చేరితే కనీసం వందల సంఖ్యలో అక్కడికి రాకపోవడంతో బస్సుయాత్ర తుస్సుయాత్ర అయిందన్నారు. జనాలు లేకపోవడంతో 100మీటర్ల దూరం మాత్రమే సీఎం జగన్ బస్సుపైన ప్రయాణించారన్నారు. బస్సుయాత్ర అంటే బస్సుపైనుండి అభివాదం చేయాలని, బస్సులో నుండి అభివాదం చేయడం కాదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, రామాంజనేయరెడ్డి, రామగంగిరెడ్డి, సుధాకర్రెడ్డి, వీరభద్ర, డక్కా రమేష్, వేమకుమార్, నాయక్, డి.వి.సుబ్బారెడ్డి, మడకా శ్రీనివాసులు, జబీబుల్లా, బీజేపీ నాయకులు సుష్మా, విజయలక్ష్మి, ఎస్సీమోర్చ రాష్ట్ర కార్యదర్శి శివకృష్ణ, యువమోర్చ జిల్లా కార్యదర్శి మునగాల చంద్ర, జనసేన నాయకులు వెంకట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బహుబాషా పండితులు పుట్టపర్తి నారాయణాచార్యులు



పులివెందుల రూరల్, మార్చి 28, ప్రభాతవార్త ః
బహుబాషా పండితులు పుట్టపర్తి నారాయణాచార్యులు అని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అన్నారు. పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో గురువారం పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేట్ డీన్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు 14ఏళ్ల వయసులోనే పద్యకావ్యాన్ని రాశారని, హృషికేష్లో ఆయన ప్రతిభకు శివానంద సరస్వతి ముగ్దుడై సరస్వతిపుత్ర బిరుదును ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయిశ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఆర్యవైశ్య కమిటీ నియామకం,

మైదుకూరు మార్చి 28, ప్రభాత వార్త



: కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్)ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ (అనుబంధ సంస్థ)కమిటీ నియామాకం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహసభ గౌరవ చైర్మెన్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ ఆధర్యంలో జరిగింది. ఆర్యవైశ్య ఆణిముత్యం, ప్రముఖ వ్యాపారవేత్త సూరిశెట్టి ప్రసాద్గుప్త మరో ఉన్నత పదవిని పొందారు, మైదుకూరు ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య జిల్లా కమిటీ ఎన్నికల్లో ప్రత్యేక చెరగని ముద్ర వేసుకున్నారు. ఆ కమిటీలో మైదుకూరు ఆర్యవైశ్యులకు అధిక ముఖ్య పదవులు వరించాయి, ఈ నెల 31వతేదిన రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవం జరగనుందని తెలియజేశారు. ఈ కమిటీలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యాక్షులుగా సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్త, జిల్లా వర్కింగ్ ప్రసిడెంటుగా ఎలిశెట్టి వెంకట గురు ప్రసాద్, అదే విధంగా మండల యువజన సంఘం ప్రసిడెంటుగా గుమ్మిడేల మధు, మండల సేవాదళ్ ప్రసిడెంటుగా అయ్యప్పశెట్టి సురేంధ్ర, మండల ఆర్యవైశ్య సంఘం ప్రసిడెంటగారు కొప్పరపు రామకృష్ణ, మండల మహిళా మండలి ప్రసిడెంటుగా మాలేపాటి పద్మజాతో పాటు మరోక ఆరు మంది సభ్యులకు కమిటీలో స్థానం కల్పిస్తూ కమిటీ ఎన్నుకొవడం జరిగింది. తమపై నమ్మకంతో కమిటీలో స్థానం కల్పించినందుకు కడప జిల్లా కమిటీకి మైదుకూరు ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాశం సుధాకర్ గుప్తా, సెక్రటరీ మేడా కామేశ్వర రావు, కోశాధికారి మురహరి సునిల్కు మార్లకు మైదుకూరు అమ్మవారిశాలలో కమిటీ సభ్యులు శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

# సొంత జిల్లాలోనే జగన్ బహిరంగ పూర్తిగా విఫలం

## ఎన్నికల అనంతరం అధికారం చేపట్టేది టీడీపీ నే టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 28, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన మొట్టమొదటి బహిరంగ సభజన ఆదరణ లేక పూర్తిగా విఫలమైందని టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగన్ బహిరంగ సభ వైసీపీ ప్రభుత్వ అరాచకపాలకు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపి రాష్ట్రం అధోగతి పాలు చేశారన్నదానికి నిదర్శనం అన్నారు. రాబోయే ఎన్నికలలో అఖండ మెజార్టీ సాధించి టిడిపి అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సభలో జగన్‌మాట్లాడిన మాటలకు స్పందిస్తూ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య చేసిన వారికి మద్దతు చంద్రబాబు ఇస్తున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు. వివేకా హత్య ఎవరు చూశారో ప్రజలకు దేవునికి తెలుసన్నది నిజమనాననరు. హత్య చేయించిన వారిని పక్కనే పెట్టుకొని జగన్ మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు. ఎంత నిస్సిగ్గుగా ముఖ్యమంత్రి వివేకా కూతురిపై నిందలు మోపుతూన్నరని విమర్శించారు. జగన్ లాంటి అరాచకవాదిని ఎదుర్కోవ డానికిరాష్ట్ర భవిష్యత్తుకు మూడు పార్టీలు కూటమి కట్టాయని తెలిపారు. గత ఐదేళ్లుగా బిజెపితో జతకట్టి కేవలం స్వార్థ ప్రయోజనాలకు రాష్ర అభివృద్ధిని తాకట్టుపెట్టిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి కాదా అని ప్రశ్నించారు. 25మందిఎంపీలను వైసీపీకి అందిస్తే ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ తెచ్చారా అని ప్రశ్నించారు. కేవలం జగన్‌పై ఉన్న కేసులను మాఫీ చేసుకోవడానికి కేంద్రం దగ్గర మోకలిళ్లావని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ అరాచకపాలన ప్రజలుగుర్తించాలని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీని ఇస్తారని ప్రభుత్వం ఏర్పాటుచేసేది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ సమవేశంలో మాజీ మన్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, చౌటపల్లి మార్తలలక్ష్మిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, బేపారి గౌస్, జనసేన నాయకులు సుంకర మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు

# ఎం.సి.ఎం.సి అనుమతి తప్పని సరి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు



వీడియో/ఆడియో రికార్డు చేసుకుని ప్రకటన టైటిల్, ప్రకటన తయారుకు అయిన ఖర్చు, ప్రకటనలు ఇవ్వడానికి అయ్యే ఖర్చు వంటివి సూచిస్తూ ధరఖాస్తును టెలికాస్ట్ సర్టిఫికెట్ కోసం కడప కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఎం.సి.ఎం.సి.కమిటీకి రెండు సెట్లు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన ఎం.సి.ఎం.సి.కమిటీ పరిశీలించి టెలికాస్ట్ సర్టిఫికెట్ మంజూరు చేస్తుందని తెలిపారు. టెలికాస్ట్ సర్టిఫికేట్ పొందిన తరువాత మాత్రమే టీవి/కేబుల్/రేడియో/ప్రచార వాహనాల్లో ప్రకటనలు ఇవ్వాల్సి వుంటుందని, టెలికాస్ట్ సర్టిఫికేట్ లేని ఎన్నికల ప్రకటనలు ఎవ్వరూ ప్రదర్శించరాదన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు.. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.. ధ్రువీకరణ లేకుండా ఎవరైనా ప్రకటనలు ఇస్తే ఎన్నికల సంఘం మార్గదర్శకాల నిబంధనల మేరకు సదరు ప్రకటనకు అయ్యే ఖర్చును సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమ చేయబడుతుందని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.



## తెలుగుదేశం దేశం - బీజేపీ - నాయకుల ఆత్మీయ కలయిక ..

రానున్న ఎలక్షన్స్ లో - తెలుగుదేశం - జనసేన - బీజేపీ ల - కూటమి -గెలుపే లక్ష్యంగా - అనుసరించాల్సిన - భవిష్యత్తు కార్యాచరణ పైన చర్చించారు, బీజేపీ జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి చంద్ర మోహన్ రెడ్డి వీరు టీడీపీ సీనియర్ నాయకులు పుత్త నరసింహారెడ్డి, యువ నాయకుడు చైతన్య రెడ్డిని సన్మానించి బీజేపీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శ్రీ సతీష్ చంద్రగారు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రాంప్రసాద్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శ్రీ పాలెం సురేష్ కుమార్ రెడ్డి పెండ్లిమర్రి బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ చెన్నా రెడ్డి వీరపునాయినిపల్లి మండల అధ్యక్షుడు గణేశ్వర యాదవ్ కమలాపురం మండల నాయకుడు కిషోర్ కుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ అర్జున్ రెడ్డి మరియు యువమోర్చా నాయకులు బత్తల పవన్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బిజెపి సీనియర్ నాయకులు రామసుబ్బయ్య, గంగాధర్ యాదవ్, ప్రశాంతి, రెడ్డి ప్రసాద్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రభు కుమార్ వివిధ మోర్చాల నాయకులు ఆరు మండలాల కమిటీ నాయకులు పాల్గొనడం జరిగింది

## చంద్రబాబును కలిసిన తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి



మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గురువారం మదనపల్లె అతిధిభవనంలో తంబళ్లపల్లె ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి, ఆయన సతీమణి దాసిరిపల్లె కల్పనారెడ్డిలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లెలో టిడిపి జెండా ఎగురవేయాలని చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన, బిజెపి వారివెంట సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రచారం చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. తంబళ్లపల్లెలో గెలుపేద్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లెలో వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించి టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

# ద్విచక్ర వాహణాల రికవరీలో

## పోలీసుల ప్రతిభను అభినందించిన డీఎస్పీ టీడీ.యశ్వంత్

ముద్దనూరు, మార్చి 28, ప్రభాతవార్త:
ద్విచక్ర వాహణాల దొంగల ముఠా అరెస్ట్‌పై గురువారం స్థానిక అప్డేట్ పోలీస్‌స్టేషన్ ఆవవణంలో జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్, సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ పత్రికా విలేకరులసమావేశంలో వివరాలను వెల్లడించారు. అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు ఆ యువకులు ద్విచక్ర వాహణాల చోరి మార్గాన్ని ఎంచుకున్నారు. రహదారులు, ఇళ్ల ముందు నిలుపుదల చేసిన, అరిగిపోయిన తాళం చెవులద్విచక్ర వాహణాలను లక్ష్యంగా ఎంచుకొని చోరి చేయడం ప్రారంభించారు. వీటిని వివిధ ప్రాంతాలలో తక్కువ ధరలకు విక్రయించి ఆ నగదుతో విలాస జీవితం గడుపుతున్నారు. చివరికి ముద్దనూరు పోలీసులకుచిక్కి కటకటాలపాలయ్యారు. ముద్దనూరు మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన పస్కలపాటి అబ్దుల్ బాషా, కొత్తపల్లె చిన్న బాష వారి వద్ద నుండి హోండా కంపెనీకి చెందిన 18ద్విచక్ర వాహణాలను స్వాధీనపరుచుకొని కేసు నమోదుచేసినట్లు వివరించారు. సోమవారం రైల్వే నిలయం బయట పార్క్ చేసిన ద్విచక్ర వాహణం కనబడుట లేదు అని శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్ఐ మైనుద్దీన్ తోటి సిబ్బంది గురువారంస్థానిక ముద్దనూరు-తాడిపత్రి బైపాస్ రోడ్డులో వాహణాలను తనిఖీ చేయుచుండగా ముద్దాయిలు రైల్వే నిలయంలో దొంగతనం చేసిన బైక్‌పై వెలుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సుమారు ఒక సంవత్సరంనుండి దోపిడికి పాల్పడిన 18 ద్విచక్ర వాహణాలను స్వాధీనపర్చుకోవడమైందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహణాల రికవరీ చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన ఎస్ఐ మైనుద్దీన్, ఏఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్ రమేష్‌కుమార్,సురేంద్ర, హోంగార్డు రంగనాయకులుకు, స్టేషన్ సిబ్బందికి డీఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి

# హుండీ ఆదాయం 4,73,700



ప్రొద్దుటూరు అర్బన్, 
మార్చి 28, ప్రభాతవార్త:
బొల్లవరంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానములోని హుండిని గురువారం లెక్కింపు చేయగా 206రోజులకు గాను 4,73,700 రూపాయలే దేవస్థానమునకు ఆదాయంవచ్చిందని చైర్మెన్ గోన ప్రభాకర్ రెడ్డి, దేవదాయ శాఖ అధికారులు రామచంద్రాచార్యులు, జగన్‌మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చాడా రామకృష్ణారెడ్డి, కాకరాడ రాజశేఖర్, గాలి మురళీ కృష్ణ యాదవ్,కేవి చలపతి, దాదిరెడ్డి శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బివి ప్రభాకరరెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శివచంద్రారెడ్డితోనే తన రాజకీయ ప్రయాణం
## ఎంపీటీసీ సౌభాగ్యమ్మ



ప్రొదుటూరు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త: కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనను గుర్తించి పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ పదవి అప్పగించి ప్రజలకు సేవ చేయమని ఆజ్ఞాపించారని, ఏనాడు తానురాజకీయ ప్రలోభాలకు లొంగలేదని, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఏ పార్టీలో ఉంటే తాను ఆ పార్టీలో చేరుతానే తప్ప ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుచరుల ప్రలోభాగలకు లొంగనని ఎంపీటీసీ సౌభాగ్యమ్మతెలిపారు. గురువారం ఉదయం స్థానిక కొర్రపాడు రోడ్డులోని కొనిరెడ్డి ఆయిల్ మిల్ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో తాను వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాద్ రెడ్డి వర్గంలోని చేరి సర్పంచ్ కొనిరెడ్డికి షాక్ ఇచ్చానని అవాస్తవాలు ప్రచారం చేశారని, అయితే కండువా వేసుకొని ఫోటోలు దిగిన మాట వాస్తవమే అని, సర్పంచ్ కొనిరెడ్డి వైసీపీలో ఇప్పటికి కొనసాగుతున్నారుకాబట్టే తాను ఎమ్మెల్యే రాచమల్లు వద్దకు వెళ్లి సంప్రదింపులు జరిపినట్లు, కాగా తనకు తెలియకుండా సామాజిక మాధ్యమాలలో ఫోటోలు హల్చల్ చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే రాచమల్లు వర్గంలోకి వెళ్లలేదనితనను ఎటువంటి ప్రలోభాలకు వారు గురి చేయలేదని, తనకు 20లక్షల రూపాయలు ముట్టినట్లు అవాస్తవాలు ప్రజలలో చక్కర్లు కొడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆ మాటలను ఖండించారు. అనంతరం సర్పంచ్‌కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ తనకు తన వర్గానికి భారీ షాక్ అంటూ సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు హల్చల్ చేయగా ఎంపీటీసీ సౌభాగ్యమ్మ తన వెంటే ఉన్నారని, ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని అన్నారు. ఈ ఎన్నికలలో తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లుకూ సహకరించే ప్రసక్తే లేదని ఆయన ఓటమికి తన శక్తికి మించి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇదిలా ఉండగా కొత్తపల్లి పంచాయతీకి చెందిన
మరో వార్డు మెంబర్ తిరుపాల్ రెడ్డికి రాచమల్లు వర్గం 50లక్షల రూపాయలు ఆశ చూపి తమ వర్గంలో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ అనుచరులు, పలువురుముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట,
## కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాముడు, ప్రసాద్‌బాబు





చిన్నమండెం, మార్చి 28(ప్రభాతవార్త):
మండలంలోని దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కోదండ రామాలయ విగ్రహప్రతిష్ట, సీతారాముల కళ్యాణోత్సవంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీటీడీ మాజీ బోర్డ్ సభ్యుడు, టీటీడీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని పూజలు చేసి మొక్కుకున్నారు. వీరిని ఆహ్వానించిన గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, బాణసంచాల మధ్య ఘనస్వాగతం పలికి పూలమాలలు వేసి దుస్సాలువాతో సన్మానించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రసాద్‌బాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, వెంకటరమణ, నారాయణ, రాంబాబు, శంకర, ఆంజనేయులు, అశోక్, ఆంజనేయులు, కిరణ్, వెంకటరమణ, వెంకటపతి, పెద్దయ్య, ప్రవీణ్, ప్రమోద్, మహేష్, సురేష్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వీడ్కోలు చెప్పిన షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గురువారం హెలిప్యాడ్‌లో టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా పుష్పగుచ్ఛం అందజేసి వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రజాగళం బహిరంగసభ విజయవంతం కావడం, పార్టీలో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారు. ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. చంద్రబాబుకు వీడ్కోలు కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచినబాబు, టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నాదేళ్ళ విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

# పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



సంబేపల్లె, మార్చి 28, ప్రభాతవార్త: పలువురు వైసీపీ వీడి రాయచోటి టీడీపీ అభ్యర్థి ముండ్లపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. పీఎన్ కాలనీ గ్రామం ఊటుపాలెం చెందిన కొండమర్ల రామచంద్ర కుటుంబం గొల్లపల్లెకు చెందిన కాంట్రాక్టర్ నాగరాజ, రెడ్డిరాములను టీడీపీ కండువా కప్పి సాదరంగా రాంప్రసాద్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. రాజశేఖర్‌రెడ్డి పాలన నుంచి జగన్ మోహన్‌రెడ్డి పాలన వరకు కాంగ్రెస్, వైసీపీలోనే కొనసాగామని మాకు ఎటువంటి గుర్తింపు లేదన్నారు. రాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.